# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906, తేది. 17-09-2001)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ -27

సర్క్యులర్ నెం. 2 తేది. 03-02-2017

**డియర్ కామ్రేడ్స్,**

తేది. 13-01-2017 న డిజిగ్నేషన్ కమిటీ సమావేశము జరిగింది. దీని ప్రాముఖ్యత లెఫ్ట్ అవుట్ క్యాడర్స్‌కు కూడా డిజిగ్నేషన్లు మార్చాలని దానికి బి.ఎస్.ఓన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఇప్పటి వరకు జరిగిన విషయం తెలియజేసింది. తేది. 31-03-2016 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్.లో నాన్ ఎగ్జిక్యూటీవ్‌ల సంఖ్య 164, 790, క్యాడర్ల సంఖ్య 132, 13 క్యాడర్లకు గాను టి.ఎం, ఆర్.ఎం., సీనియర్ టి.ఒ.ఎ., టి.టి.ఎ) డిజిగ్నేషన్లు మార్చబడినది. వారి సంఖ్య 145 355 మిగిలిన క్యాడర్లు 119 నాన్ నాన్ ఎగ్జిక్యూటీవ్‌ల సంఖ్య 19 4 35 అంటే వారికి డిజిగ్నేషన్లు మార్చాలని యున్నది. దీనిపై లోతుగా చర్చించిన తర్వాత ఒక సబ్ కమిటీని వేసారు. ఈ కమిటీ తేది. 31-01-2017 నాటికి అభిప్రాయము తెలియజేస్తుంది. ఆ తదుపరి డిజిగ్నేషన్ కమిటీ సమావేశం ఫిబ్రవరి చివరి వారంలో జరుగునని తెల్పింది.

1. **నీతి ఆయోగ్ దాని పరిణామాలు.**

గౌరవనీయులైన మన ప్రధాని గారు తేది. 15-08-2016న ఎర్రకోట నుండి మాట్లాడుతూ బి.ఎస్.ఎన్.ఎల్.లో చాలా మార్పులు వచ్చి లాభాల బాటలోనికి నడుస్తుంది. దీనికి ప్రభుత్వము పూర్తి సహకారాన్ని అందిస్తుంది అని తెలియజేశారు. మనమందరము సంతోషించాము. కానీ ఇప్పుడు దానికి వ్యతిరేకంగా వార్తలు వింటున్నాము. నీతి ఆయోగ్ ముందు పేరు ప్లానింగ్ కమీషన్. దీని పేరు జనవరి 2015లో నీతి అయోగ్‌గా మార్చినారు. నీతి అయోగ్ చాలా సబ్‌గ్రూపులుగా ఏర్పడి అన్ని విషయాలలో కలుగచేసుకొని సూచనలు ఇచ్చుట మొదలు పెట్టింది. దానిలో నుండే స్వచ్ఛ భారత్ వచ్చింది. శ్రీ డా॥ అరవింద్ పానగరియా గారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పర్చి దేశంలోని 74 పి.ఎస్.యు.ల పనితనము గూర్చి అధ్యయనము చేసి ఒక రిపోర్టు గూడా ప్రభుత్వానికిచ్చింది. దానిలో భాగంగా 26 కంపెనీలను మూసివేయాలని, 10 కంపెనీలలో డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని, 22 కు సేవలను పునరుద్ధరిస్తు డిస్ ఇన్వెస్ట్ చేయాలని, 6 కంపెనీలను స్టేట్ గవర్నమెంట్లకు ఇవ్వాలని తెలియజేసింది. అక్టోబర్ 2016 లో కొన్ని కంపెనీలలో స్ట్రాటజిక్ సేల్‌ను తేవాలని మరి కొన్నింటిని మూసి వేలాయలని చెప్పినట్టు తెలియవచ్చింది. మీడియా రిపోర్ట్‌ల ప్రకారం బి.ఎస్.ఎన్.ఎల్. ఐ.టి.ఐ.లను స్ట్రేటజిక్ సేల్ పేరుతో సేల్/ట్రాన్స్‌ఫర్ చేస్తారని తెలియవస్తుంది. ఈ వార్త తప్పని స్టేట్స్‌మెన్ పేపరులో వచ్చింది. కావున పైన తెలియచేసిన దాని ప్రకారము 6 కంపెనీలలో బి.ఎస్.ఎన్.ఎల్. ఉన్నదా? లేదా అనేది తేలాల్సియున్నది. డిసెంబర్ చివరి వారంలో డిప్యూటీ సెక్రటరీ,మయూర్ మహేశ్వరి, ఐ.ఎ.ఎస్. గారు డి.ఒ.టి.కి లెటర్ వ్రాస్తూ తేది. 01-01-2017 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితి అంటే లాభాలు, నష్టాలు తెలియచేయాలని చెప్పింది. అంటే బి.ఎస్.ఎన్.ఎల్.ను సెల్ చేయడమా లేదు ట్రాన్స్‌ఫర్

చేయటమా అనేది దాని అర్థం. ఈ పరిణామం వలన బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్‌లో అనుమానాలు వేస్తున్నాయి. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.యొక్క స్టేటస్‌ను తక్కువ చేయాలనే ఆలోచన వచ్చిందా అని అనుమానంగా వున్నది. కావున ప్రభుత్వ పి.ఎస్.సి.యు.లన్నింటికీ ఈ పరిస్థితి ఏర్పడనున్నదా అనేది కూడా ఒక ఆలోచన. బి.ఎస్.ఎన్.ఎల్. ఒక చిన్న కంపెనీ కాదు. కొన్ని లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడివున్నవి. ఇప్పుడిప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్. ఆపరేషనల్ ప్రాఫిట్‌లోకి వచ్చింది. నష్టాలు కూడా తగ్గినవి. దీనిని గ్రహించి సి.హెచ్.క్యూ. కమ్యూనికేషన్ మినిష్టరు గారికి మరియు నీతిఆయోగ్ చైర్మన్ గారికి కూడా లోగడ ఉత్తరాలు వ్రాసింది. మరియు ఎప్పటి కప్పుడు పరిస్థితిని గమనిస్తూనే వున్నది. మనము మనకు అన్నం పెట్టే కంపెనీని కాపాడుకొనుటకై ఎన్ని త్యాగాలు చేయడానికైనా సిద్ధంగా వుండాలని విజ్ఞప్తి.

3. **థర్డ్ పి.ఆర్.సి.** దేశంలోని పి.ఎస్.యు.లలో పనిచేసే ఎగ్జిక్యూటివ్స్‌కు థర్డ్ పి.ఆర్.సి. ఏర్పడింది. ఆ కమిటీ రిపోర్టు కూడా గవర్నమెంటుకు ఇచ్చింది. ఇది చాలా చిత్రంగా వున్నది. సామాన్యంగా పి.ఆర్.సి. రిపోర్టు గవర్నమెంటుకు ఇచ్చే ముందు దానిలో ఏమి రికమండ్ చేశారో, తెలియజేసిన తర్వాతనే గవర్నమెంటుకు సబ్‌మిట్ చేయాలి. కానీ అలా జరగలేదు. ఏడవ పే కమిటీ రిపోర్టు గవర్నమెంటుకు ఇచ్చేముందు కమిటీ ప్రతిపాదనలు తెలియజేశారు. ఆ తరువాత కమిటీలు వేశారు. దీనికి బిన్నంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో ఈ కొత్త ఒరవడి మొదలు పెట్టుట అంతుపట్టకుండా వున్నది. అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్. నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు కమిటీ వేశారు. కానీ డి.పి.ఇ. ప్రతిపాదనలు రాలేదంటున్నారు. మరియు డి.పి.ఇ. ప్రతిపాదనలు ఇచ్చిన దానికేమో వేజ్ కమిటీ ప్రతిపాదనలు తెలియదు. ఇదంతా గందర గోళ పరిస్థితిగా ఏర్పడింది. నా ఆలోచన ప్రకారం ఎగ్జిక్యూటీవ్‌ల పి.ఆర్.సి. రిపోర్టు వచ్చిన తర్వాతనే నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు పి.ఆర్.సి.పై చర్చ మొదలవుతుంది. లేనిచో నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్లు అన్ని కలిసి బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌పై వత్తిడి పెంచాల్సిన అవసరం వున్నది.

4. తేది. 28-01-2017న హైదరాబాద్ యూనియన్ ఆఫీసులో సెక్రెటేరియట్ సమావేశము కా॥ టి. నరేందర్ గారి అధ్యక్షతన జరిగింది. సర్కిల్ కాన్ఫరెన్స్ జరిగి ఒక నెల గడిచింది. కావున జిల్లాలోని పెండింగ్ సమస్యలపై జిల్లా కార్యదర్శులు సర్కిల్ యూనియ్‌కు తెలియజేయడం జరిగింది. మరియు ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీకి మన రాష్ట్రం నుండి పంపించాల్సిన తీర్మానములు కూడా తెలియజేశారు.

ఎ. తెలంగాణ రాష్ట్రములోని అదిలాబాద్,నిజామాబాద్ మరియు ఖమ్మం, వరంగల్‌లను మెర్జర్ చేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుచున్నవి. భౌగోళికంగా వీటిమధ్యలో వున్న దూరము 150 నుండి 200 కి.మీలో వుండును. ముఖ్యంగా చిన్న పనికోసం నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు సిర్పూర్ కాగజ్‌నగర్ నుండి నిజామాబాద్‌కు రావాలన్నా, భద్రాచలం నుండి వరంగల్‌కు రావాలన్నా చాలా ఇబ్బందిగా వుండును. కావున ఈ ప్రతిపాదనను విరమింపచేయాలని సి.జి.ఎం. మరియు సి.ఎం.డి.ని కూడ కోరాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పుడిప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్. కొంత అభివృద్ధిలోకి వస్తోంది. ఇట్టి పరస్థితిలో ఈ మెర్జర్ ప్రతిపాదన సరికాదని అందరు అభి ప్రాయ పడినారు.

బి. ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్లు పెంచినచో బి.ఎస్.ఎన్.ఎల్.కు లాభాలు పెరుగుట వాస్తవం. సంగారెడ్డి జిల్లాలో మన స్టాఫ్ ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్లు ఇస్తున్నారు. కానీ దీనికి భిన్నంగా పి.జి.ఎం.

వరంగల్ గారు ఒక కొత్త ఒరవడిని ప్రారంభించారు. ప్రైవేట్ వారిని ప్రోత్సహిస్తూ, ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్లు వారితో ఇప్పిస్తున్నాడు. దీని వల్ల మన స్టాఫ్ అందరు ఐడిల్‌గా వుంటున్నారు. పి.జి.ఎం, గారి దృష్టిలో ఫీల్ట్ స్టాఫ్ మొత్తంగా పని చేయరు అని చెప్పుట విచారకరం, అవలేబుల్‌గా ఉన్న స్టాఫ్ పనిచేయకుంటే వారి ఆలోచనకు విలువ వుంటుంది. ముఖ్యంగా వారు మన బి.ఎస్.ఎన్.ఎల్. కనెక్షనులు కూడా ప్రైవేట్ వారితో డైవర్ట్ చేయిస్తున్నారు. వరంగల్, ఖమ్మం జిల్లాలో ఈ విధానముతో అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడినది. బి.ఎస్.ఎన్.ఎల్.కు ఆప్షన్ ఇచ్చిన అధికారులు కూడా ఈ విధంగా ప్రైవేట్ వారికి మద్ధతును ఇస్తూ బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులను మోసపుచ్చుట సరియైన విధానము కాదు. దీనిపై పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి బి.ఎస్.ఎన్.ఎల్.కు నష్టపర్చే పద్ధతిని నిలుపుదల చేయాలని జిల్లా కార్యదర్శులు 28-01-2017న జరిగిన సమావేశములో అభిప్రాయ పడ్డారు. దీనిని సి.జి.ఎం. గారి దృష్టికి తీసుకువెళ్ళుటకు సర్కిల్ యూనియన్ చొరవ చూపాలని తెల్పినారు.

సి. నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము తేది. 02-02-2017న కా॥ వెంకట్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగింది. కా॥ మస్తాన్ వలీ జిల్లా కార్యదర్శి గారు ఎన్.ఎఫ్.టి.లో చేరిన కొత్త సభ్యులను ఆహ్వానిస్తూ, కండువాలతో సత్కరించినారు. జిల్లా నలుమూలల నుండి ఎక్కువ సంఖ్యలో సభ్యులు హాజరైనారు.

ఈ మావేశానికి కా॥ టి. సరేందర్, సర్కిల్ అధ్యక్షులు, కా॥వి.కె. ముత్యూ, జిల్లా కార్యదర్శి హైదరాబాద్ మరియు సర్కిల్ కార్యదర్శి హాజరై బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితి, పెన్షన్, పి.ఎల్.ఐ., థర్డ్ పి.ఆర్.సి. యొక్క వివరాలు తెలియజేయుట జరిగింది. ఆ తరువాత జి.ఎం. గారిని కలిసి పెన్షన్ కేసులను వెంటనే సెటిల్ చేయాలని, కామారెడ్డిలో సి.ఎస్.సి.ని తొందరగా షిఫ్ట్ చేయాలనీ, గత 6 నెలల నుండి స్టాఫ్‌కు ఇవ్వాల్సిన సబ్బు మరియు టవల్ ఇవ్వాలని మరియు జిల్లాలోని స్టాఫ్‌నకు మెడికల్ కార్డులు వెంటనే ఇవ్వాలని కోరుట జరిగింది.

డి. తేది. 03-02-2017న ఆర్.టి.టి.సి. ఆఫీసు ముందు ఎన్.ఎఫ్.టి. జెండాను ఎగురవేసి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు చర్చించడం జరిగినది. దానికి కా॥ సురేష్ మరియు జిల్లా కార్యదర్శి కా॥ ఐ. సత్యనారాయణ గారు చూపిన చొరవకు సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమానికి సర్కిల్ కార్యదర్శి, అధ్యక్షులు మరియు హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్ కామ్రేడ్లు హాజరైనారు.

**విప్లవాభివందనములతో...**

ఇట్లు

**(కా॥ ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి, తెలంగాణ